స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఘనంగా వివేకానంద జయంతి
- చిత్ర పటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళి

జనగామలో వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సేవా సమితి నాయకులు

తరిగొప్పుల : వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న యువత

జనగామ చౌరస్తా, జనవరి 12 : యువత స్వామి వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు సూచించారు. స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనగామ జిల్లా కేంద్రంలో వివేకానంద సేవా సమితి, బీజేపీ, ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గమ్యం లేకుండా జీవించే యువకులకు వివేకానందుడి బోధనలు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశిస్తాయని తెలిపారు. మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తిగా ప్రతిఒక్కరూ జీవించాలన్నారు. వివేకానంద చూపిన మార్గం ఆచరణీయమన్నారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల శేఖర్, గుగ్గిళ్ల మహేశ్, ఫకీరు యాదగిరి రెడ్డి, ఇట్టబోయిన రాజు, సత్యం, బీజేపీ నాయకులు కేవీఎల్ఎన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, అనిల్, శంకర్‌సింగ్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తోట హృతిక్, కార్తీక్, నితీశ్, మహేందర్, ఉమర్, సాయి, రాజు, దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో వివేకానంద జయంతి వేడుకలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, పలు యువజన సంఘాలు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వివేకానందుడు చిన్నతనం నుంచే ఆధ్యాత్మికత వైపు నడిచి యువతను సన్మార్గం వైపు నడువాలని సూచించారన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలను ఆదివారం లింగాలఘనపురంలో ఘనంగా నిర్వహించారు. లింగాలఘనపురం పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. హైస్కూల్ ఎదుట వివేకానంద పార్క్‌లో ఏర్పాటు చేసిన వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తి చేసిన ఘనుడు వివేకానందుడన్నారు. గ్రామీణ ప్రాంత యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని గ్రామ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు గంట రవీందర్, రాగల్ల ఉపేందర్, ఏదునూరి వీరన్న, చెన్నూరి మల్లేశం, వంగ మురళి, బిట్ల శ్రీనివాస్, ఎడ్ల రాజు, కేమిడి వెంకటేశ్, ఓడపెల్లి రమేశ్, శ్రీధర్, వంగ ఉప్పలయ్య, నాగరాజు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 12 : స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని శివునిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సు-మిత్ర మిత్ర మండలి ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీపీ భీంశర్మ హాజరయ్యారు. ప్రతి ఏటా సు-మిత్ర మిత్ర మండలి ఆధ్వర్యంలో ఒక వర్గాన్ని సన్మానించే వారు. ఈ సారి 80మంది పాల ఉత్పత్తిదారులను దాతల సహకారంతో ఘనంగా సన్మానించారు. అనంతరం శివునిపల్లి గ్రామానికి చెందిన మారెడుపాక రామ్ రచించిన అగ్గిపూలు పుస్తకాన్ని ఏసీపీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐ జీ వేణు, ప్రముఖ రచయిత్రి నెల్లుట్ల రమాదేవి, వెటర్నరి డాక్టర్ మౌనిక, మిత్రమండలి సభ్యులు యంజాల ప్రభాకర్, వీటీ శ్రీనివాస్, ఎండీ దస్తగిరి, రాపర్తి సుధాకర్, ముగ్దంపురం కిశోర్, గోళి రాజశేఖర్, పాలకుర్తి సోమశేఖర, కొకోటి రాంకిషన్, కొలిపాక శరత్, జొన్నల సోమేశ్వర్, పార్శి రామారావు, నాగబండి వెంకట్రాంన రృయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలు..ప్రాణదాతలు..

రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడిన వారమవుతామని స్టేషన్ ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్‌రాజు అన్నారు. ఆదివారం లయన్స్‌క్లబ్ భవనంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు కిషన్ రాజు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీ నాయిని విజయ్‌కుమార్, కోశాధికారి ఎం వెంకటేశ్వర్లు, లయన్ సభ్యులు గుండెటి సంపత్, సామల ఉపేందర్, మాదారపు ధనుంజయ్, డా.కరుణాకర్‌రెడ్డి, గట్టు రమేశ్, కొకోటి రాంకిషన్, ఆమంచ మధుసూదన్, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గట్టు చేరాలు, జీడి ప్రసాద్, మారపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


లింగాలఘనపురంలో నివాళులర్పిస్తున్న పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్ : ఉత్తమ పాడిరైతు ఉపేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మిత్రమండలి సభ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్ : రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న గట్టు శోభ

తాటికొండలో కబడ్డీ క్రీడను తిలకిస్తున్న గ్రామస్తులు

తాటికొండలో సంక్రాంతి క్రీడలు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 12 : మండలంలోని తాటికొండ గ్రామంలో సంక్రాంతి క్రీడోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం తాటికొండలో గ్రామీణ సంక్రాంతి క్రీడోత్సవాలను ఎస్సై రమేశ్, మండల మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. మొదటి రోజు 15వాలీబాల్ టీంలు, 35మంది పాటల పోటీల్లో పాల్గొన్నారు. కాగా 385ఇంటి ముందు ముగ్గులను పరిశీలించినట్లు క్రీడల ఇన్‌చార్జి అక్కనపల్లి అంజయ్య, ఉబ్బని మల్లేశం తెలిపారు. కాగా 19 కబడ్డీ టీంల తలపడుతున్నాయని, వీరిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి నగదు బహుమతులు అందించనున్నట్లు ఆయన తెలిపారు. మిగతా వారికి షీల్డు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాము, కబడ్డీ రాజు, ఏదునూరి వెంకట్రాజం, బేతి మంజుల, సంజీవరెడ్డి, సిద్దుల సుదర్శన్, బొంకూరి యాదగిరి, ఐలోని రవి, పోకల నారాయణ, పీఈటీలు తిరుమలేశ్, సురేశ్, నేతాజీ, మధు, భాస్కర్, కుమార్, సునిల్ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

జనగామ చౌరస్తా, జనవరి 12 : సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఆదివారం జనగామ పట్టణంలో ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా శాఖ తరపున మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ చంద్రజ్యోతి హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభకనబర్చిన పలువురికి ప్రథమ, ద్వితీయ, తృతీయతోపాటు ఏడు కన్సోలేషన్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ మాధంశెట్టి వరూధిని, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు వంగాల కల్యాణి, మహంకాళి హరిశ్చంద్ర గుప్త, పజ్జూరి గోపయ్య, గన్ను నర్సింహులు, భిక్షపతి, రవీందర్, ఆంజనేయులు, రాములు, కిశోర్, వెంకటనారాయణ, అనూజ, స్రవంతి, రామారావు, రాణి, నిర్మల, కళావతి, ఉపేందర్, నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

తిరుమల్‌రెడ్డిని సన్మానిస్తున్న జర్నలిస్టులు

రిటైర్డ్ ఆర్మీ జవానుకు సన్మానం

బచ్చన్నపేట, జనవరి 12 : మండలంలోని ఇటికాలపల్లికి చెందిన రిటైర్డు ఆర్మీ జవాను బోడిగం తిరుమల్‌రెడ్డిని ఆదివారం బచ్చన్నపేట జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తేలుకంటి మురళి, ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రెడ్డి, జర్నలిస్టులు పంబాల మల్లేశం, మల్యాల బాల్‌నర్సయ్య, వనమైన వెంకటేశ్‌గౌడ్, పర్వతం మధుప్రసాద్, కర్రె రాజులు పాల్గొని తిరుమల్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మురళి మాట్లాడుతూ దేశానికి ఇరవై ఏళ్లకు పైగా సేవలు అందించిన తిర్మల్‌రెడ్డి ఉద్యోగ విరమణ పొంది గ్రామానికి చేరుకున్నారన్నారు. వారి తల్లిదండ్రులు ఎంతో గొప్ప వారని కొనియాడారు. ఇక నుంచి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయానికి రూ.5వేలు విరాళం

బచ్చన్నపేట, జనవరి 12 : మండల కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి ఆలయానికి మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు చెందిన సామాజిక సేవా కార్యకర్త జంగిటి విద్యానాథ్ రూ.5వేలు అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు ఆ నగదును అందించారు. ఉత్సవాలు దిగ్విజయంగా నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు, రాష్ట్ర నాయకులు మచ్చ నరేందర్, గుర్రపు బాలరాజు, మంగళంపల్లి కృష్ణమూర్తి, మండల నాయకులు బేతి కృష్ణమూర్తి, కుడాకల లక్ష్మణ్, గోలి బుచ్చిరాజు, వల్లాల శ్రీనివాస్, మామిడాల పాండు, గణపురం నాగేశ్, వేముల రాములు, మురళి పాల్గొన్నారు.

ఆర్ఎంపీ సంఘం అధ్యక్షుడిని సన్మానిస్తున్న విద్యానాథ్

ఆర్ఎంపీ, పీఎంపీల మండల అధ్యక్షుడికి సన్మానం

బచ్చన్నపేట, జనవరి 12 : మండలంలో ఇటీవల మండల అధ్యక్షుడిగా ఎన్నికైన బండారి ఆంజనేయులును ఆదివారం గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. సామాజిక సేవా కార్యకర్త జంగిటి విద్యానాథ్ ఆధ్వర్యంలో ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. ఇరవై ఏళ్లుగా వైద్య వృత్తిలో కొనసాగడం గొప్ప విషయమన్నారు. గ్రామం నుంచి మండల అధ్యక్షుడిగా ఎన్నికైనందున వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిమ్మ సంజీవరెడ్డి, జంగిటి ప్రభాకర్, చల్ల సంతోష్‌రెడ్డి, డాక్టర్ మహదేవ్, ఎర్రోళ్ల నర్సింహాయాదవ్, ఎర్రోళ్ల రాజు, వనం సదానందం, నర్సిములు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొండ జాతరకు ప్రత్యేక బస్సులు

హనుమకొండ చౌరస్తా, జనవరి 12 : కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు ప్రత్యేకంగా అదనపు బస్సు సర్వీసులను నడపనున్నట్లు వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఆదివారం కొత్తకొండ జాతరలో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. హనుమకొండ, హసన్‌పర్తి, ముల్కనూరు మీదుగా కొత్తకొండకు బస్సులు నడుస్తాయని తెలిపారు. 13 నుంచి 16వ తేదీ వరకు ఈ సర్వీసులు నడుస్తాయని, పెద్దలకు రూ.60, చిన్నారులకు రూ.30 టికెట్ ధర నిర్ణయించినట్లు చెప్పారు.

'రియల్టర్ల కోసమే జూపార్కు తరలింపు'

వరంగల్, జనవరి 12 : రియల్టర్లకు జూ పార్కు స్థలాన్ని కట్టబెట్టడం కోసం నగరం నుంచి జూ పార్కును తరలిస్తామని మంత్రి కొండా సురేఖ ప్రకటించారని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మంత్రి ప్రకటనపై స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జూపార్కు ఎదురుగా ఉన్న సైన్స్ సెంటర్ స్థలంపై కన్నేసిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు జూపార్కు తరలింపులో మరో కుట్ర ఉందని మండిపడ్డారు.

పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం చేయొద్దు

పరకాల, జనవరి 12 : పారిశుధ్య నిర్వహణను నిర్లక్ష్యం చేయొద్దని 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో ఆదివారం పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

కబడ్డీ క్రీడకు పెరుగుతున్న ఆదరణ

పాలకుర్తి, జనవరి 12 : కబడ్డీ క్రీడకు పల్లెల్లో ఆదరణ పెరుగుతోందని, యువత కబడ్డీ ఆటపై మక్కువ చూపుతున్నారని మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు, ఎంవీఐ గంట రవీందర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో యువ చైతన్యయాత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ఆదివారం నిర్వహించారు. తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డితో కలిసి రవీందర్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత ఆటలతోపాటు చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. స్వామి వివేకనంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, విజేందర్ రెడ్డి, వీరమనేని యాకాంతారావు, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, యూత్ అధ్యక్షుడు ఎడవెల్లి సోమేశ్వర్, ఎలమకంటి సందీప్, చిట్యాల రఘు, పీఈటీలు సోంమల్లు, అశోక్, పెనుగొండ రమేశ్, కమ్మగాని నాగయ్య పాల్గొన్నారు.

క్రీడల ప్రారంభోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న గంట రవీందర్

50ఏండ్లు నిండిన వారికి పింఛన్లు ఇవ్వాలి

బచ్చన్నపేట, జనవరి 12 : 50ఏండ్లు నిండిన ప్రతి రజకుడికి ప్రభుత్వం పింఛన్ వర్తింప జేయాలని రజక సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు పెనుమెల్లి సురేశ్‌బాబు కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలుగా ఉన్న రజకులను ఎస్సీ జాబితాలోకి మార్చాలన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వారసులమైన తమ సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేయాలన్నారు ప్రతీ ప్రభుత్వ పథకం రజకులకు అందించాలన్నారు. ఇస్త్రీ షాపు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ ఉచిత కరెంటు వర్తింపజేయాలన్నారు. దోబీఘాట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండలంలో డ్రై క్లీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. గౌడన్నలకు ఇచ్చిన విధంగా టూ వీలర్లు ఇవ్వాలన్నారు. కుల వృత్తిపైనే ఆధారపడి కుటుంబాలు వెల్లదీస్తున్న రజకులు సామాజిక, రాజకీయ, ఆర్థికంగా ఎదిగేందుకు చేయూతనివ్వాలన్నారు.

అనాథాశ్రమంలో అన్నదానం

అనాథాశ్రమంలోని పిల్లలకు అన్నం వడ్డిస్తున్న సంతోష్‌కుమార్ దంపతులు

జఫర్‌గడ్, జనవరి 12 : మండల కేంద్రంలోని మా ఇల్లు ప్రజాధరణ అనాథాశ్రమంలోని పిల్లలకు బజ్జూరి సంతోష్‌కుమార్-రేవతి దంపతులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సంతోషకుమార్ దంపతుల ప్రథమ పుత్రుడు జనక దత్త వర్ధంతిని పురస్కరించుకొని అతని జ్ఞాపకార్థం ఆశ్రమ పిల్లలకు శనివారం రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకురాలు గాదె పుష్పాఇన్నయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధ సోమయ్య, శ్రవణ్‌కుమార్, సోమేశ్వర్, మణికాంత్, వెంకన్న, శ్రీనివాస్, రాజు, పూర్ణచందర్, సతీశ్, హరి, శంకర్, నాగరాజు, కృష్ణమూర్తి, సుధీర్, రమేశ్, నాగార్జున పాలొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మున్నూరుకాపు గ్రామ కమిటీ ఎన్నిక

అధ్యక్షుడు బావండ్ల శ్రీనివాస్‌పటేల్

నర్మెట, జనవరి 12 : మండలంలోని హన్మంతాపూర్ గ్రామ మున్నూరుకాపు కమిటీ అధ్యక్షుడిగా బావండ్ల శ్రీనివాస్ పటేల్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని నియమించారు. ఉపాధ్యక్షుడిగా మైదం శ్రీధర్‌పటేల్, కార్యదర్శిగా జంగిటి నాగేశ్వర్‌పటేల్, కోశాధికారిగా చల్లా వెంకటేశ్‌పటేల్, ఆడిటర్‌గా బావనల సంపత్‌పటేల్, సలహాదారులుగా చల్ల రామనర్సయ్యపటేల్, అంగడి ఆంజనేయులుపటేల్, వల్లాల లక్ష్మయ్యపటేల్, రవీంద్రపటేల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మున్నూరుకాపులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమ ఎన్నికకు సహకరించిన కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

యువత జీవితాన్ని నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు

హెల్త్‌అండ్‌ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకన్న

సీతారాంపురంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ

దేవరుప్పుల, జనవరి 12 : ఇన్నాళ్లూ పట్టణాలకే పరిమితమైన డ్రగ్స్, గంజాయి, మద్యం పల్లెకు వ్యాపించడంతో యువత భవిష్యత్ నాశనమవుతుందని హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకన్న అన్నారు. సీతారాంపురంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీ ఆదివారం జరుగగా ఏఎస్సై సదానందం జెండా ఊపి ప్రారంభించారు. ట్రస్ట్ సభ్యులతోపాటు గ్రామంలోని యువత, ప్రజాప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొనగా శివాజీ సెంటర్ నుంచి దుర్గమ్మ గుడి వరకు కొనసాగింది. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించారు. గ్రామంలో మత్తు పదార్థాలు పూర్తిగా నిర్మూలనకు యువత నడుం బిగించాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడితే సార్థకత ఉంటుందన్నారు. అనంతరం ట్రస్ట్ ద్వారా సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఏఎస్సై సదానందం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఉప్పల సురేశ్‌బాబు, బస్వ మల్లేశ్, రెడ్డి రాజుల రమేశ్, బస్వ వెంకన్న, వరికెల రతన్, రాంచందర్, బస్వ రమేశ్, బస్వ వెంకన్న, బత్తుల సత్తయ్య, జహంగీర్, గుంటి అజయ్, స్థానిక హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు యాఖూబ్, ఆంజనేములు, అశోక్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పగిడపల్లి సతీశ్, వైస్‌చైర్మన్లు పుప్పాల విష్ణు, హనుమాజీ, కార్యదర్శి పోరండ్ల మహేందర్, బాషిపాక సుధాకర్, పుప్పాల సోమేశ్వర్, దొడ్డి రమేశ్, అనంతుల శివ, పెండెం ఉపేందర్, సమ్మయ్య ఉన్నారు

బాధిత కుటుంబానికి మిత్రుల ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న బాల్యమిత్రులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 12 : ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న అంగడి ఎలేంద్ర కుటుంబానికి ఆమె బాల్య స్నేహితులు ఆర్థిక సాయం అం దించి అండగా నిలిచారు. ఆదివారం డివిజన్ కేంద్రానికి చెందిన అంగడి ఎలేంద్ర ఈ నెల 2న ఆత్మహత్య చేసుకోగా మడికొండ జడ్పీ స్కూల్‌లో 2004 - 2005 సం వత్సరానికి చెందిన పదో తరగతి స్నేహితులు మృతురాలి కూతురు వైష్ణవి పేరుపై రూ.32వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండు అందించారు. ఆర్థిక సాయానికి సహకరించిన బాల్య మిత్రులతోపాటు లిఫ్ట్ మెకానిక్‌లకు వైష్ణవి, మృతురాలి భర్త ఉపేందర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

చిల్పూరు, జనవరి 12 : చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన కనుకుంట్ల కోటయ్య (55) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. గ్రామానికి చెందిన మార్కండేయ పద్మశాలి పరపతి సంఘం తరపున బాధిత కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో చిల్పూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర పద్మశాలి సంఘం జాయింట్ సెక్రటరీ గజ్జెల దామోదర్, గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు మెరుగు సుధాకర్, పేరాల నాగభూషణ్, మంద రాజమౌళి, పేరాల కుమారస్వామి, పేరాల రాజన్‌బాబు, బిట్ల సిద్ధిరాములు, కనుకుంట్ల నారాయణ, కనుకుంట్ల యాదగిరి, సామల రాజయ్య పాల్గొన్నారు.

జనగామలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రెస్టన్ ఇనిస్టిట్యూట్ పూర్వవిద్యార్థులు

తరిగొప్పుల : ఉపాధ్యాయులతో 2005-06 పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

లింగాలఘనపురం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు

దేవరుప్పుల : కడవెండి ఉన్నత పాఠశాలలో ..

జనగామ చౌరస్తా/తరిగొప్పుల/లింగాలఘనపురం/దేవరుప్పుల, జనవరి 12 : పలు పాఠశాలల్లో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా చదుకున్న పాఠశాలలకు చేరుకుని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని మురిసిపోయారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి ఘనంగా సన్మానించారు. వారు చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలోని తులిప్ గార్డెన్‌లో ఆదివారం స్థానిక ప్రెస్టన్ స్కూల్‌లో 30ఏళ్ల క్రితం పదో తరగతి పూర్తి చేసుకున్న 1994-95 విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకున్నారు. గురువులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి సొంతూళ్లకు తిరిగి పయనమయ్యారు. కార్యక్రమంలో ప్రెస్టన్ స్కూల్ మాజీ హెచ్ఎం కేఎం జాన్, ఉపాధ్యాయులు మూర్తి, వెంకటాచారి, విజయలత, సుగుణ, రాణి, లక్ష్మీనర్సమ్మ, జయశీల, నారాయణరెడ్డి, నథానియేల్‌తోపాటు పూర్వ విద్యార్థులు కత్తుల శ్రీధర్, సొడ మధు, మర్యాల శ్రీనివాస్, మాదారపు సంతోశ్, వెంకటరత్నం, డాక్టర్ సరళ, విమల, శోభారాణి, ఉషా, అండాలు, నాగరాజు పాల్గొన్నారు. తరిగొప్పుల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యవించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. విద్య నేర్పించిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరించి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. లింగాలఘనపురం హైస్కూల్‌లో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్